సంక్షేమాభివృద్ధికి పట్టం కడదాం





శెట్టూరు : ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి ఉషశ్రీ చరణ్, రాయదుర్గం: అధ్యాపకులను ఓటు అభ్యర్థిస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, బెళుగుప్ప: ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

- మంత్రి ఉషశ్రీచరణ్, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి
- జోరుగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

శెట్టూరు: ప్రజా సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న వైఎస్సార్‌సీపీ తరఫున పోటీలో ఉన్న ఎమ్మెల్సీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి కేవీ ఉషశ్రీచరణ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులు వెన్నపూస రవింద్రారెడ్డి, ఎం.వి రామ చంద్రారెడ్డికి ఓటు వేయాలని కోరుతూ మంత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామ సచివాలయం, పాఠశాలలు, గ్రామంలోని పట్టబద్రులను మంత్రి కలసి ఓటును అభ్యర్థించారు. చదువుకున్నవారు, విజ్ఞానవంతులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సుపరిపాలనను ఆలోచించాలన్నారు. రాష్ట్రానికి 13 లక్షల కోట్ల పెట్టుబడులు, 6 లక్షలకు పైగా ఉద్యోగావకాశాలు అందిపుచ్చుకొన్న ఘనత వైఎస్సార్‌సీపీదన్నారు. ఈ నెల 13న పట్టబద్రులు, ఉపాధ్యాయులు ఓటు హక్కును ఉపయోగించుకోవాలని, వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటును వేయాలని మంత్రి కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మీదేవి, సచివాలయాల మండల కన్వీనర్ తీన్మార్ తిమ్మరాజు, మండల మాజీ కన్వీనర్ సోమనాథరెడ్డి, వైస్ ఎంపీపీ చెవుల కిష్టప్ప, నాయకులు హరినాథరెడ్డి, కేశవరెడ్డి, బొమ్మజ్జి రమేష్, రామకృష్ణ, శ్యామ్‌సుందరచౌదరి, టైలర్ వన్నూరుస్వామి, సుధాకర్, సర్పంచ్‌లు ప్రకాష్, ఎంపీటీసీ నరసింహప్ప పాల్గొన్నారు.

మంచిచేసే ప్రభుత్వానికి మద్దతుగా నిలవండి

రాయదుర్గం/రాయదుర్గం రూరల్/కణేకల్లు: అభివృద్ధికి, అవకాశ వాదానికి మధ్య ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్నాయని, మేధావులైన పట్టభద్రులు, ఉపాధ్యాయులు ఈ విషయాన్ని గుర్తించి మీ సంక్షేమం, అభివృద్ధి, మీ పిల్లల భవిష్యత్తును కోరే జగన్ ప్రభుత్వానికి ప్రతి ఓటరు మద్దతుగా నిలవాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి విజ్ఞప్తిచేశారు. సోమవారం రాయదుర్గం పట్టణం, రూరల్, కణేకల్లు, డి హీరేహాళ్ మండలాల్లోని పలు పాఠశాలల్లో ఉపాధ్యాయులు, గ్రామ సచివాలయాల్లోని సిబ్బందిని, గ్రాడ్యుయేటర్లను వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, అయా మండలాల ఎంపీపీ, జెడ్పీటీసీ, మండల కన్వీనర్లు, పార్టీ అనుబంధ సంఘం ప్రతినిధులు, ముఖ్య నాయకులతో వెళ్లి ఆయన కలిశారు. పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థులుగా బరిలో నిలిచిన వెన్నపూస రవీంద్రారెడ్డి, రామచంద్రారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు. టీడీపీ అధికారంలో ఉన్నన్నాళ్లు నిరుద్యోగ వ్యవస్థ పెరిగిపోయిందన్నారు. ఈ ఆలోచన సీఎం జగన్‌ను కలిచివేయడంతోనే గ్రామ సచివాలయాలు, వలంటీర్ల వ్యవస్థలు పుట్టుకొచ్చాయన్నారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఒకే నోటిఫికేషన్ ద్వారా 1.35 లక్షల మందికి శాశ్వత ఉద్యోగ అవకాశాలు దక్కగా, మరో 2.50 లక్షల మందికి పైగా వలంటీర్ల అందుబాటులోకి వచ్చారన్నారు. ఉనికోసం పాకులాడే టీడీపీ కి ఓటు వేయడం వల్ల ప్రయోజనం ఉండబోదని స్పష్టం చేశారు. మంచి చేసే ప్రభుత్వానికి మేధావులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు అండగా నిలిచి ఆశీర్వదించాలని విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, నాయకులు దేశాయి చంద్రశేఖర్ రెడ్డి , మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్ రెడ్డి, జెడ్పీ మాజీ సభ్యుడు పాటిల్ నాగిరెడ్డి, కణేకల్లు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ ఆలూరు చిక్కణ్ణ, పట్టణ కన్వీనర్ టి.కేశవరెడ్డి, కార్యదర్శి ఆదిసద్గురు చంద్రశేఖర్‌రెడ్డి, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు మారెంపల్లి మారెన్న, మండల జేసీఎస్ కన్వీనర్ హనుమంతరావు, నాయకులు యంద్రకాయల వన్నూరప్ప, చిన్న సర్మస్, నాగరాజు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి

బెళుగుప్ప: వైఎస్సార్‌సీపీ తరఫున బరిలో ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి కోరారు. సోమవారం మండల కేంద్రంలో వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ రమణ, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వీరన్నతో కలసి ఆయన బెళుగుప్పలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థులకు మద్దతుగా విస్తృత ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ పట్టభద్రుల అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి, ఉపాధ్యాయ అభ్యర్థి రామచంద్రారెడ్డికి మొదటి ప్రాధాన్యతా ఓటును వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ పెద్దన్న, మార్కెట్‌యార్డు మాజీ ఉపాధ్యక్షుడు పాటిల్ నాగిరెడ్డి, ఆవులెన్న సహకార సంఘ అధ్యక్షుడు శ్రీనివాసులు, బెళుగుప్ప సచివాలయ కన్వీనర్లు కరుణాకర్, పూల ప్రసాద్, నాయకులు త్రిలోక్ రెడ్డి, రామేశ్వరరెడ్డి, పాతన్న, గాంగ్యానాయక్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యం



కూడేరు: బ్యాలెట్ నమూనా విడుదల చేస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి

కూడేరు: పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి రామచంద్రారెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సచివాలయాల కన్వీనర్లు, వైఎస్సార్‌సీపీ నేతలకు ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి దిశానిర్దేశం చేశారు. సోమవారం ఆయన కూడేరులో సచివాలయ కన్వీనర్లు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో కలుగుతున్న లబ్ధిని ఓటర్లకు వివరించి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు ఓటు వేసేలా చైతన్యపరచాలన్నారు. కార్యక్రమంలో బెస్త కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రమణ, బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు సీపీ వీరన్న, సచివాలయాల మండల కన్వీనర్ జల్లిపల్లి దేవేంద్ర, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రాజశేఖర్, పార్టీ నేతలు పాల్గొన్నారు.

బెళుగుప్ప: ఈ నెల 13న జరిగే పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని వెంకటేశ్వర కల్యాణమంటపంలో వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్, సచివాలయాల మండల కన్వీనర్ తలారి రామాంజనేయులు అధ్యక్షతన పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, సచివాలయ కన్వీనర్ల సమావేశానికి పార్టీ బీసీసెల్ జిల్లా అధ్యక్షుడు సీపీ వీరన్న, బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ రమణతో కలసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించి సీఎంకు కానుకగా ఇద్దామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పెద్దన్న, మార్కెట్‌యార్డు మాజీ వైస్ చైర్మన్ పాటిల్ నాగిరెడ్డి, సర్పంచ్‌లు ఎండీ పెద్దన్న, రత్నమ్మ, రుద్రానంద, రామిరెడ్డి, పురుషోత్తం, ప్రకాశ్‌రెడ్డి, ఆవులెన్న సహకార సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు, ఎంపీటీసీ ప్రసాద్, నాయకులు త్రిలోక్‌రెడ్డి, సుదర్శనరెడ్డి, రామేశ్వర రెడ్డి, వెంకటరెడ్డి, మారుతిరెడ్డి, కరుణాకర్, పూల ప్రసాద్, కేశవరెడ్డి, ఎర్రిస్వామి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో వసతుల పరిశీలన



బెళుగుప్ప: అధికారులకు సూచనలిస్తున్న ఆర్డీఓ నిషాంత్‌రెడ్డి

బెళుగుప్ప/రాయదుర్గం/ఉరవకొండ/బ్రహ్మసముద్రం/కళ్యాణదుర్గం: బెళుగుప్ప మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను కళ్యాణదుర్గం ఆర్డీఓ నిషాంత్‌రెడ్డి సోమవారం పరిశీలించారు. పట్టభద్రులు, ఉపాధ్యాయ ఓటర్లకు సంబంధించి ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లను ఆయన తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రంలో తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లుత్ తదితర వసతుల ఉండేలా చూడాలని అధికారులను ఆర్డీఓ ఆదేశించారు. ప్రతి ఓటరుకూ స్లిప్‌లను అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ మల్లారెడ్డి, డీటీ హుస్సేన్ పీరా, ఆర్‌ఐ నగేష్‌బాబు, పీఆర్ జేఈ సుదాకర్, పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాసరావు, వీఆర్‌ఓ ఎర్రిస్వామి పాల్గొన్నారు. అలాగే డి.హీరేహాళ్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని డిప్యూటీ తహసీల్దార్ బసవకుమార్, ఎంపీడీఓ భాస్కర్‌బాబు, ఎస్‌ఐ రామకృష్ణారెడ్డి పరిశీలించారు. ఉరవకొండ ప్రభుత్వ ఎస్‌కే ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లను తహసీల్దార్ సయ్యద్ షాబుద్దీన్, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ప్రతాప్‌రెడ్డి, సీఎస్‌డీటీ రమేష్, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ ఫామీదాబేగం, వీఆర్‌ఓలు, సచివాలయ ఉద్యోగులు పరిశీలించారు. బ్రహ్మసముద్రం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌ను తహసీల్దార్ బాలకిషన్, ఎంపీడీఓ వెంకటనాయుడు, ఎస్‌ఐ పరుశురాముడు, పీఆర్ జేఈ విజయకృష్ణ తనిఖీ చేశారు కళ్యాణదుర్గం పట్టణంలోని స్థానిక జడ్పీహెచ్ నార్తు పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల మున్సిపల్ కమీషనర్ వెంకటేశులు, ఇన్‌చార్జ్ తహసీల్దార్ నాగరాజు, ఎన్నికల డీటీ వెంకటేశులు పరిశీలించారు.

ఎమ్మెల్సీ ఓటింగ్‌పై అవగాహన

రాయదుర్గం రూరల్: రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలపై మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం విస్తృతంగా అవగాహన కల్పించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పట్టభద్రులు, వలంటీర్లకు పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ వెల్ఫేర్ సహాయకులు అవగాహన కల్పించారు.

మొదటి ప్రాధాన్యత ఓటు వేయండి

ఉరవకొండ/ఉరవకొండ రూరల్/బ్రహ్మసముద్రం/వజ్రకరూరు/విడపనకల్లు/కళ్యాణదుర్గం/రాయదుర్గంటౌన్/గుమ్మఘట్ట: వైఎస్సార్‌సీపీ బలపరుస్తున్న ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థులు రామచంద్రారెడ్డి, వెన్నపూస రవీంద్రారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు ఇవ్వాలని కోరుతూ సోమవారం పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు సుడిగాలి ప్రచారం చేపట్టారు. ఎంపీపీ చంద్రమ్మ, జెడ్పీటీసీ పార్వతమ్మ, సచివాలయ కన్వీనర్ ఆసీఫ్, మాజీ ఎంపీపీ ఏసీ ఎర్రిస్వామి, పాఠశాల కమిటీ చైర్మన్ కాసుల ఆంజి, వైస్ ఎంపీపీ నరసింహులు, రూరల్ సచివాలయ కన్వీనర్ తేజోనాథ్, పెన్నహోబిళం కమిటీ మాజీ చైర్మన్ అశోక్, పట్టణ కన్వీనర్ బ్యాంకు ఓబుళేసు, జెడ్పీ మాజీ సభ్యుడు తిప్పయ్య, వాణి విద్యాసంస్థల అధినేత రఘురాములు, సర్పంచ్ సుజాత, నాయకులు ఎర్రిస్వామిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ఉలిగప్ప, ఎంఎల్‌ఓ ఓబులేసు తదితరులు పాల్గొన్నారు

- బ్రహ్మసముద్రం మండలంలో నిర్వహించిన ప్రచారంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బసవరాజు, ఎంపీపీ కంభం చంద్రశేఖర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ వెంకటేశ్‌నాయక్, సర్పంచ్‌లు ఆదినారాయణరెడ్డి, గోవిందప్ప, మాజీ సర్పంచ్‌లు వెంకటేశులు, తిప్పేస్వామి గౌడ్, నాయకులు పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి, నజీర్ , డీలర్ తిమ్మారెడ్డి, బాధపల్లప్ప, ఎల్లప్ప, మల్లేష్, గంగాధర, నాగరాజు, శరణప్ప పాల్గొన్నారు.
- వజ్రకరూరు మండలంలో నిర్వహించిన ప్రచారంలో వైఎస్సార్‌సీపీ రైతువిభాగం రాష్ట్ర కార్యదర్శి వెంకటరెడ్డి, మార్కెట్ కమిటి చైర్‌పర్సన్ సుశీలమ్మ, జేసీఎస్ మండల కన్వీనర్ రాచన్న, సర్పంచులు మోనాలిసా, సురేంద్ర, మల్లెల జగదీష్, యువజన విభాగం అధ్యక్షుడు డిష్ సురేష్, ఉపాధ్యక్షుడు ఉస్మాన్, ఎఫ్‌పీఓ చైర్మన్ అమర్‌నాథ్, సచివాలయ కన్వీనర్లు కె.పార్వతి, రాకెట్ల బాబు, పట్టారాజు, శీనా నాయక్, మండల కార్యదర్శి నల్లబోతులరాజు, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు నల్లబోతుల కిరణ్ పాల్గొన్నారు.
- విడపనకల్లు మండలంలో నిర్వహించిన ప్రచారంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బసన్న, ఎంపీపీ కరణం పుష్పావతి ,జెడ్పీటీసీ హనుమంతు, మాజీ సర్పంచు భీంరెడ్డి, నాయకులు సుంకన్న, దేశాయ్ సిద్రార్థ, కురుబ గిరిబాబు, హంపయ్య, సత్తి, కృష్ణ పాల్గొన్నారు.
- కళ్యాణదుర్గం పట్టణంలోని విద్యానగర్‌లో నిర్వహించిన ప్రచారంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జయంఫణి, పట్టణ కన్వీనర్ గోపారం శ్రీనివాసులు, కౌన్సిలర్ లక్ష్మన్న, నాయకులు సుధీర్, ఉమాపతి, సుధాకర్ రెడ్డి, హేమ, హబీబ్ పాల్గొన్నారు.
- రాయదుర్గం పట్టణంలో నిర్వహించిన ప్రచారంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, కౌన్సిలర్లు భీమనపల్లి నాగవేణి, శారదదేవి, పొరాళ్ల గోవిందరాజులు, కొంతం దేవరాజు, వార్డు ఇన్‌చార్జ్‌లు పొరాళ్ల శివకుమార్, కృష్ణమూర్తి, దివాకర్, గోరంట్ల సత్యనారాయణ పాల్గొన్నారు.
- గుమ్మఘట్ట మండలంలో నిర్వహించిన ప్రచారంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బోయ మంజునాథ్, ఎంపీటీసీ ఈరన్న , మాజీ సర్పంచ్ చిత్రశేఖరప్ప, సర్పంచులు ,సచివాలయాల కన్వీనర్లు, గ్రామవలంటీర్లు, గృహసారథులు, వైఎస్సార్‌సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చిక్కణ్ణేశ్వరస్వామి ఆలయ పూజారి తొలగింపు

కణేకల్లు: ఓ మహిళతో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్న పూజారి ఉదంతం రెండ్రోజుల క్రితం వెలుగులోకి రావడంతో చిక్కణ్ణేశ్వరస్వామి ఆలయ కమిటీ, గ్రామ పెద్దలు ఆ పూజారిని విధుల్లో నుంచి తొలగించారు. వివరాలు... కణేకల్లులో ప్రసిద్ధిగాంచిన చిక్కణ్ణేశ్వరస్వామి ఆలయ పూజారి బసవరాజు తన భార్యతో వివాహేతర సంబంధాన్ని కొనసాగిస్తున్నాడంటూ ఆమె భర్త సోమవారం ఆలయకమిటీ దృష్టికి తీసుకువచ్చాడు. ఆలయకమిటీ అధ్యక్షుడు జే.ప్రసాద్‌రెడ్డి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలతో సమావేశం నిర్వహించి, పూజారిని విధుల నుంచి తొలగిస్తూ తీర్మానం చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ విశ్రాంత సీఈఓ క్రిష్టారెడ్డి, వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ టి.కేశవరెడ్డి, మృత్యుంజయ్య, రామ్మోహన్‌రెడ్డి, వేలూరు మరియప్ప, ఆర్కే బద్రీ, బజాజ్ తిప్పేస్వామి, మీసాల రవీ, హురళి తిప్పేస్వామి, జీ.రామక్రిష్టారెడ్డి, గంగలాపురం ముత్తు పాల్గొన్నారు.

పప్పుశనగ కొనుగోలు కేంద్రం ప్రారంభం



పప్పుశనగ విత్తనం సేకరిస్తున్న అధికారులు, నాయకులు

విడపనకల్లు: ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పలు పంటలకు మద్దతు ధర కల్పించి రైతులను ఆదుకుంటున్నారని ఎంపీపీ కరణం పుష్పావతి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బసన్న అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సొసైటీ గోడౌన్‌లో పప్పుశనగ విత్తన కొనుగోలు కేంద్రాన్ని ఎంపీపీ చేతుల మీదుగా అధికారులు ప్రారంభించారు. తొలిరోజున విడపనకల్లు రైతులకు సంబంధించి పప్పుశనగ విత్తనం కొనుగోలు చేపట్టారు. మంగళవారం ముస్లింలకు చెందిన షాదీఖానా వద్ద విత్తన కొనుగోలు చేస్తామన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర క్వింటాల్ రూ.5,333తో కొనుగోలు చేస్తున్నామని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దారు బ్రహ్మయ్య, ఏఓ పెన్నయ్య, పార్టీ సొసైటీ చైర్మన్ బోయ శ్రీరాములు, మాజీ సర్పంచు భీంరెడ్డి, సర్పంచు జయసింహ, మాజీ ఎంపీటీసీ గోవప్ప, నాయకులు బి.సుంకన్న, సిద్దార్థ, తిమ్మారెడ్డి, కురుబ గిరిబాబు, సొసైటీ సీఈఓ ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

వైభవంగా లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవం

కంబదూరు: మండలంలోని కదిరిదేవరపల్లిలో లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు గ్రామానికి చెందిన చంద్రమోహన్‌రెడ్డి దంపతుల చేతుల మీదుగా నరసింహస్వామి, చెంచులక్ష్మి, ఆదిలక్ష్మి కల్యాణోత్సవాన్ని వేదపండితులు చేపట్టారు. భక్తులు పెద్దసంఖ్యలో స్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

బ్యాంకు ఎదుట రైతుల ధర్నా

విడపనకల్లు: మండల కేంద్రంలో కెనరా బ్యాంకు మేనేజర్ తమను మోసం చేస్తున్నారంటూ రైతులు సోమవారం బ్యాంకు ఎదుట బైఠాయించి బ్యాంకు మేనేజర్ డౌన్ డౌన్ అంటూ ధర్నా చేపట్టారు. బ్యాంకు మేనేజర్ వీరకిషోర్ రైతుల వ్యక్తిగత ఖాతాలను తనకిష్టమెచ్చినట్లు లాక్ చేస్తున్నారని, క్రాపు రుణాలకు సంబంధించి రైతులకు ఇష్టం లేకపోయినా రూ.30 వేల వరకూ డిపాజిట్ చేస్తుకుంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి కూలీల ఖాతాలను సీజ్ చేయడమే కాకుండా.. వారి అనుమతి లేకుండా ఖాతాలో నుంచి నగదును డ్రా చేస్తున్నారని వాపోయారు. ఎందుకిలా చేస్తున్నారని అడిగితే దుర్భాషలాడుతున్నారని, సెక్యూరిటీ గార్డు చేత బయటకు తోయిస్తున్నారని వాపోయారు. పోలీసులు వచ్చి సమస్యను సద్దుమణిగించారు.

అబ్బురపరిచిన బైక్‌పై ప్రయోగశాల

ఉరవకొండ: మండలంలోని ఆమిద్యాల ప్రభుత్వ జెడ్పీ ఉన్నత పాఠశాలలో బైక్‌పై ప్రయోగశాల (ల్యాబ్ ఆన్ బైక్) అబ్బుర పరిచింది. సోమవారం టాటా విండ్ పవర్, ఆగస్త్య అంతర్జాతీయ ఫౌండేషన్ సంయుక్తగా బైక్‌పై ప్రయోగశాల కార్యక్రమాన్ని ఎంఈఓ ఈశ్వరప్ప, హెచ్‌ఎం నాగమంజుల, టాటా పవర్ సీఎస్‌ఆర్ హెడ్ రామనగౌడ్, సుధాకర్, ఆగస్త్య ఫౌండేషన్ ఏరియా మేనేజర్ దశరథ, మోహన్, ఆనంద్ ప్రారంభించారు. వారు మాట్లాడుతూ సంస్థకు చెందిన ఉద్యోగి ద్విచక్రవాహనంలో 10 సూట్‌కేసుల్లో ప్రయోగశాల పరికరాలు తీసుకొచ్చి ప్రతి నెలలో ఒక వారం హైస్కూల్ విద్యార్థులకు ప్రయోగాలు వివరిస్తారన్నారు. ఈప్రయోగాల ద్వారా విద్యార్థులు ఎంతో నేర్చుకుంటారన్నారు. అనంతరం ఎంఈఓ మినీ ఎగ్జిబిషన్, మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించారు.

రేపటి నుంచి తిప్పేరుద్రస్వామి బ్రహోత్సవాలు

కుందుర్పి: మండల సరిహద్దున ఉన్న వదనకల్లు గురు తిప్పే రుద్రస్వామి బ్రహోత్సవాలు బుధవారం నుంచి ఈ నెల15 వరకూ నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బుధవారం గంగ పూజ, కలశస్థాపన, నంది ధ్వజ పూజ, 9న రుద్రాభిషేకం, సహస్ర బిల్వార్చన, 10న ఉదయం రథాగహోమం, మధ్యాహ్నం 2గంటలకు బ్రహ్మరథోత్సవం ఉంటుందన్నారు. 15వ తేదీ ఉత్సవాలు ముగియనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పశువుల జాతర ఘనంగా జరగనుంది.

10న తిప్పేరుద్రస్వామి రథోత్సవం

రాయదుర్గంటౌన్: పట్టణానికి 50 కిలోమీటర్ల దూరంలో కర్ణాటకలోని చెళ్లికెర తాలూకా నాయకహట్టిలో వెలసిన మహిమాన్వితుడు గురు తిప్పేరుద్రస్వామి రథోత్సవం ఈ నెల 10న నిర్వహించనున్నారు. రాయదుర్గం, కళ్యాణదుర్గం నియోజకవర్గాల నుంచి జాతరకు వేలాది మంది భక్తులు తరలివెళ్తారు.

క్లుప్తంగా

'సమ్మిట్' విజయవంతంపై నేడు సంబరాలు

రాయదుర్గం: విశాఖపట్నంలో నిర్వహించిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ విజయవంతం కావడం పై పట్టణంలోని స్థానిక వినాయక సర్కిల్ వద్ద మంగళవారం ఉదయం 10:30 గంటలకు ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ ముస్తాక్ సోమవారం తెలిపారు. కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలన్నారు.

భక్తిశ్రద్ధలతో భంభంస్వామి ఉరుసు



పూజలందుకుంటున్న స్వామి జీవ సమాధి

రాయదుర్గంటౌన్: సర్వమతాలకు స్వాగతాలయం సద్గురు భంభంస్వామి ఆశ్రమంలో మహాయోగి భంషేక్ అబ్దుల్ వాహబ్‌స్వాముల ఉరుసు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సోమవారం స్వామి సందల్ వేడుక, చిత్రపటం ఊరేగింపు నిర్వహించగా సాయంత్రం దర్గాలో జరిగిన చిరాఖేస్(దీపారాధన) కార్యక్రమానికి భక్తులు పెద్దఎత్తున హాజరై మొక్కులు తీర్చుకున్నారు. సోమవారం ఉదయం చిప్పగిరి నుంచి సందల్ తీసుకొచ్చి దర్గాలో చేర్చారు. ఉరుసులో భాగంగా మంగళవారం షంషీర్ (బ్రహ్మోత్సవం), జియారత్, పౌర్ణమి, గురుపూజ పీఠాధిపతులచే ఆధ్యాత్మిక ఉపన్యాసం ఉంటుందని ఆశ్రమ నిర్వాహకులు బషీర్ అహ్మద్, అబ్దుల్ వాహబ్ తెలిపారు. కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి విచ్చేస్తున్న భక్తులకు భంభంబాబా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు.

మహిళా చట్టాలపై అవగాహన పెంచుకోవాలి



అధికారులను సన్మానిస్తున్న ఐసీడీఎస్ అధికారులు

కళ్యాణదుర్గం: మహిళా చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని వక్తలు అభిప్రాయపడ్డారు. స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో సోమవారం సీడీపీఓ లక్ష్మీ ప్రసన్న అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా ఎంఈఓ విజయకుమారి, ఎస్‌ఐ ఆశాబేగం, డాక్టర్ సత్యప్రియ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ మహిళా చట్టాల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. సైబర్ క్రైమ్, దిశా యాప్‌లపై అవగాహన పెంచుకోవాలన్నారు. లింగ నిర్ధారణ నిషేధ చట్టం గురించి వివరించారు. అనంతరం అతిథులను ఘనంగా సత్కరించారు. సూపర్‌వైజర్లు, వివిధ గ్రామాలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ఆవుల జాతర

కుందుర్పి: మండలంలోని బండమీదపల్లిలో సోమవారం సాయంత్రం ఆవుల జాతర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జుంజప్ప స్వామిని గ్రామోత్సవంగా తీసుకెళ్లి గ్రామశివారులో ప్రతిష్ఠించి, మూగజీవాలను ప్రదక్షిణలు చేయించారు. ఇలా చేయడం వల్ల జీవాలకు ఎలాంటి జబ్బులు సోకవని గ్రామస్తుల నమ్మకం. గ్రామస్తులేగాక తమ్మయ్యదొడ్డి, బొమ్మాజిపల్లి, కుందుర్పి గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

వినాయక ఉత్సవ కమిటీ ఎన్నిక

రాయదుర్గంటౌన్: పట్టణ వినాయక ఉత్సవ నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు. పట్టణంలోని సిద్ధి వినాయక బృందావనంలో జరిగిన సమావేశంలో కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ గౌరవాధ్యక్షులుగా బీసా శ్రీనివాసులు, పొరాళ్ల శివకుమార్, తాయి శేఖర్, గోపాల్‌రెడ్డి,నాసోళ్ల కృష్ణప్ప, గౌరవ సలహాదారుడిగా సోమా నీలకంఠ, అధ్యక్షుడుగా గౌని ప్రతాప్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజేష్, కోశాధికారిగా నాగభూషణం తోపాటు ఆరుగురు ఉపాధ్యక్షులు, ఆరుగురు సహ కార్యదర్శులు, ఎనిమిది మంది కార్యనిర్వాహక కార్యదర్శులు, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఎన్నికయ్యారు.

నేడు మహాలక్ష్మి జయంతి

కళ్యాణదుర్గం: స్థానిక పద్మావతి గోదాదేవి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం మహాలక్ష్మి దేవి జయంతి పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. గవ్వలార్చనలో పాల్గొనే భక్తులు తమ ఇంటి నుండే గవ్వలను తీసుకురావాలన్నారు. అలాగే హోమంలో కూర్చునే భక్తులు ఆలయ కమిటీ సభ్యుడు రాఘవేంద్ర (9440505590)ను సంప్రదించాలని వారు సూచించారు.

దూడపై చిరుత దాడి

కళ్యాణదుర్గం: మున్సిపాలిటీ పరిధిలోని ముదిగల్లుకు చెందిన వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ కుర్రా రాముకు చెందిన దూడపై చిరుత దాడి చేసి చంపింది. ఈ సంఘటన ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. రూ.12 వేల వరకూ నష్టం వాటిల్లినట్లు బాధితుడు వాపోయాడు. విషయం తెలుసుకున్న ఫారెస్ట్ సిబ్బంది సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

నేడు మంత్రి పర్యటన

కుందుర్పి: మండలంలోని బెస్తరపల్లిలో మంగళవారం మంత్రి ఉషశ్రీచరణ్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం చేపట్టనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి సోమవారం తెలిపారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు హాజరుకావాలన్నారు.

వలస కూలీకి గాయాలు

రాయదుర్గంటౌన్: పట్టణంలోని మల్లాపురం లేఅవుట్ వద్ద టిడ్కో అపార్ట్‌మెంట్ నిర్మాణంలో పని చేస్తూ ప్రమాదవశాత్తు జారి పడడంతో జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన కూలీ అన్సారీ గాయపడ్డాడు. వెంటనే అతడిని రాయదుర్గం ప్రభుత్వాస్పత్రికి తరలించి చికిత్సలు అందచేశారు. మెరుగైన వైద్యం కోసం వైద్యులు అనంతపురానికి సిఫార్సు చేశారు.

ఓటరు జాబితా విడుదల

రాయదుర్గం: రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన ఓటరు జాబితా వెలువడింది. రాయదుర్గం నియోజకవర్గంలో 6,137 మంది పట్టభద్రులు, 345 మంది ఉపాధ్యాయులు ఓటు నమోదు చేసుకున్నారని ఎన్నికల డిప్యూటి తహసీల్దార్ సుజాత తెలిపారు. ఎన్నికల వరకూ నమోదుకు అవకాశం ఉందని, అర్హత కలిగిన వారంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు.

17 నుంచి సమ్మె

కళ్యాణదుర్గం: సమస్యల పరిష్కారం కోసం ఈనెల 17 నుంచి సమ్మెలోకి వెళ్తున్నట్లు శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం కార్మికులు తిప్పేస్వామి, వన్నూరప్ప, హనుమంతరాయుడు, మహానంది, పరంధామ, నగేష్ తెలిపారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఇన్‌చార్జ్ తహసీల్దార్ నాగరాజుకు వినతిపత్రం అందజేశారు. ఐదు నెలల వేతనాలు, పీఎఫ్, ఈఎస్‌ఐ బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు.

లింగ నిర్ధారణ పరీక్షలు నేరం

బొమ్మనహాళ్/విడపనకల్లు: లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్యా నేరమని శ్రీధరఘట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ గీతాభార్గవి అన్నారు. సోమవారం అంతర్జాతీయ మహిళా వారోత్సవాల్లో భాగంగా బొమ్మనహాళ్ మండలం శ్రీధరఘట్ట గ్రామ సచివాలయంలో గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. డాక్టర్ మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షలు ప్రోత్సాహించే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ విజయభారతి, సూపర్‌వైజర్ ఉమాదేవి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. అలాగే విడపనకల్లు మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీధర్ ఆధ్వర్యంలో సోమవారం భేటీ బచావో భేటీ పడావో (ఆడ పిల్లలను రక్షించండి ఆడ పిల్లలకు చదువు చెప్పించండి) కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఎంపీపీ కరణం పుష్పావతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సూపర్‌వైజర్ శర్మస్, సచివాలయ ఏఎన్‌ఎం శ్రావణి, సచివాలయ సిబ్బంది, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ కోసం పాదయాత్ర

బ్రహ్మసముద్రం: అధికారంలోకి వస్తే వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని మాట ఇచ్చి మరచిన బీజేపీపై మరోసారి పోరాటానికి సిద్ధమవుతామని ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ కోసం సంగ్రామ పాదయాత్రను ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ఏప్రిల్ 4న విజయవాడలో రహదారుల దిగ్బంధం చేస్తామని , బీజేపీ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ధర్నా చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు డాక్టర్ చెన్నోళ్ల తిరుపాలు, సంఘం నాయకులు సతీష్, భీంలింగా, మెచ్చిరి జయప్రకాష్, గురుమూర్తి, రమేష్, తిప్పేష్ పాల్గొన్నారు.

లేగదూడల ప్రదర్శన

బొమ్మనహాళ్: మండల కేంద్రంలో జాతీయ పశు కృత్రిమ గర్భధారణ కార్యక్రమంలో భాగంగా సోమవారం లేగదూడల ప్రదర్శన కార్యక్రమాన్ని జిల్లా పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. పశువైద్యశాఖ సహాయ సంచాలకుడు డాక్టర్ నాంచారయ్య, జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ అధికారి డాక్టర్ టీ.వి సుధాకర్, జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ డాక్టర్ వినోద్‌కుమార్, బొమ్మనహాళ్ పశువైద్యాధికారి బి. వెంకట్‌రెడ్డి, పశువైద్య సిబ్బంది అనిల్, నరేష్, బాలాజీనాయక్, గోపాలమిత్ర సిబ్బంది బసవరాజు, రాజప్ప, పాడిరైతులు పాల్గొన్నారు.

నర్సరీలో అగ్ని ప్రమాదం

కళ్యాణదుర్గం: మున్సిపాలిటీ పరిధిలోని ఒంటిమిద్ది గ్రామ సమీపంలో సోమవారం ఓ వెజిటబుల్ నర్సరీలో అగ్ని ప్రమాదం జరిగింది. నర్సరీ సమీపంలోని ఎండు గడ్డిలో గుర్తు తెలియని వ్యక్తులు బీడీ, సిగరెట్ తాగి పడేయడంతో మంటలు వ్యాపించాయి. దీంతో నర్సరీలో పలు రకాల కూరగాయల నారు కాలిపోయింది. విషయం తెలుసుకున్న ఫైర్ సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి వచ్చి మంటలను అదుపు చేసి నష్టాన్ని నివారించారు. కాగా ప్రమాదంలో సుమారు రూ.70 వేల వరకు ఆర్థిక నష్టం వాటిల్లినట్లు బాధితుడు రామాంజనేయులు వాపోయాడు.